# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది:30-01-2006 సోమవారము ఉదయం : 10.30 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>
విజయవాడ, తేది:21-01-2006.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,<br>
విజయవాడ నగరపాలక సంస్థ.

ఎ జెం డా

1/752- ది.29.12.2005 గురువారము ఉదయం గం.11.00లకు మరియు ది.30.12.2005 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/753- విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

3/754- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన శ్రీ అడపా రాములు యు.పి.స్కూలులో సెకండరీ గ్రేడు టీచరుగా పని చేస్తున్న శ్రీమతి షేక్ ఆలీంభీ గారు తమ భర్త బాపట్లలో ప్రైవేటు స్కూలులో టీచరుగా పని చేస్తున్నారనియు తమ కుటుంబ సభ్యులు కూడా బాపట్లలో నివశిస్తున్నందున తమను బాపట్ల మున్సిపాలిటీకి బదిలీ చేయవలసినదిగా కోరియున్నారు.

అమలులో ఉన్న రూల్స్ ప్రకారము సదరు ఆర్జీలను కార్పోరేషను వారి అనుమతితో జిల్లా విద్యాశాఖాధికారి ద్వారా ప్రభుత్వమునకు ప్రతిపాదనతో పంపవలసియున్నది.

కావున శ్రీమతి షేక్ ఆలీంభీగారి అర్జీపై తగు నిర్ణయం చేయవలసినదిగా కార్పోరేషను వారికి కోరుచూ వ్రాయబడిన ఆఫీసు సూచనను చదవడమైనది.(క్రె3-10143/2005)

<u>శ్రీ పత్తి నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>

4/755- 28వ డివిజన్‌లో 50 వేల మంది ప్రజలు నివశిస్తున్నారు. వీరు పన్ను కట్టాలన్నా, కార్పొరేషన్‌కు ఏవిధమైన చెల్లింపులు జరగాలన్నా చాలా దూరం వెళ్ళాల్సివస్తుంది. కనుక హెచ్.బి.కాలనీ నందు ఇ-సేవా కేంద్రం ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

<u>శ్రీమతి అఫ్రీన్ సుల్తానా, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:</u>

5/756- 20వ డివిజన్‌లో గల కూర్మయ్య వంతెన ప్రక్కన నిర్మించుచున్న నూతన వంతెనకు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహనరంగా, యం.యల్.ఏ., గారి వంతెనగా నామకరణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

6/757- 20వ డివిజన్ నందు క్రొత్త వంతెన ప్రక్కన గల సులభా కాంప్లెక్స్ (పబ్లిక్ లెట్రిన్స్) కి భూగర్భ డ్రైనేజి కనెక్షను లేని కారణముగా నైట్‌శాల రైవస్ కాలువలో వెళ్ళుచున్నది. దీని వలన అక్కడ నివశించు ప్రజలకు తీవ్ర దుర్గంధము మరియు దోమలతో ప్రజలు అనారోగ్యమునకు గురి అవుచున్నారు. కావున తగిన చర్యలు తీసుకొని భూగర్భ డ్రైనేజీ కనెక్షను ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి నల్లూరు ఉషారాణి, 8వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

7/758- నగరములో భూగర్భ డ్రైనేజి తీసుకున్న అన్ని ప్రాంతముల వారికి నెలవారీ చెల్లించవలసిన చార్జీలు నగర మొత్తము ఒకే విధముగా ఉండవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోగంటి విమల కుమారి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

8/759- 13వ డివిజన్‌లోని ఫకీరుగూడెంలో గల కాలువ ప్రక్కన 6 దోబిఖానాలోని మెట్లు రిపేర్లు చేసి మెట్లు ఎక్కువ పెంచి కట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

9/760- కార్పోరేషనులో ఉన్న అతి ముఖ్యమైన శాఖలు గురించి వారు ప్రజలకు ఉపయోగపడు విధానము గురించి పట్టణ ప్రణాళికశాఖ, మంచినీటి సరఫరా, ఇంజనీరింగు విభాగము, లైటింగ్, పార్కుల అభివృద్ధి, స్వయం ఉపాధి పథకాలు అమలు గురించి తెలుసుకొనుటకు ఎక్కువ మంది కౌన్సిలులో కొత్తవారు కాబట్టి అవగాహన సదస్సు కనీసము మూడు రోజులు అధికారులతో, సీనియరు సభ్యులతో ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

10/761-మహిళలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు, సాయంత్రము 4 గంటల నుండి 8 గంటల వరకు ప్రత్యేకముగా మహిళలకు బస్సులు ఒన్ టౌన్ నుండి తాడి గడప సెంటరు వరకు, అక్కడ నుండి ఒన్ టౌన్ వరకు మరల ఒన్ టౌన్ నుండి ఏలూరు రోడ్డులో యస్.ఆర్.ఆర్.కాలేజీ నుండి స్టెల్లా కాలేజీ వరకు బస్సులు నడుపుటకు ఆర్.టి.సి. అధికారులకు కౌన్సిల్ తీర్మానం ద్వారా తెలియపర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను

శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్నబిందు, 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

11/762- గవర్నరుపేట మరియు సూర్యరావుపేటలో అవుట్ ఫాల్ డ్రైన్ మీద, బీసెంటు రోడ్డులో కాళేశ్వరరావు రోడ్డు కార్నరులో మరియు ఏలూరు రోడ్డు అప్సర థియేటరు దగ్గర కల్వర్టులు ఉన్నవి. ఈ కల్వర్టులు చాలా పెద్దవి అవటం వలన కాల్వ గుండా వెళ్ళు వ్యర్థ పదార్థములు మధ్యలో ఇరుక్కుని వాటర్ స్ట్యాగ్‌నేట్ అవుచున్నది. ఈ చెత్తను తొలగించటానికి మున్సిపాలిటి పనివారు చాలా ఇబ్బందులు పడుచున్నారు. అందువలన ఆ కల్వర్టులు మీద మ్యాన్ హోల్ వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.( 21వ డివిజనులో షుమారు 30 మ్యాన్ హోల్స్ కావలసి ఉన్నవి)

12/763- సూర్యారావు పేటలోని నరసింహరావు నాయుడు వీధిలో అండర్ గ్రౌండు డ్రైనేజి పైపులు పాత కాలము నాటివి కావటం వలన పూడుకుపోయి ఎక్కడివి అక్కడే కుండీలు పొంగుచున్నవి. అట్లా పొంగటం వలన రెండు రోజులకు ఒకసారి మిషను పెట్టవలసి వస్తున్నది. కావున పైపులు మార్చవలెనని ప్రతిపాదించుచున్నాను.

13/764- గవర్నరు పేట పాత బస్టాండు ఎదురుగా ఆరు(6) సందులలో 2 అంగుళములు మరియు 3 అంగుళముల మంచి నీటి పైపులు ఉన్నవి. అవి ఎప్పటివో కావటము వలన పూర్తిగా పాడైపోయి, మట్టితో కలసిన నీరు, మరియు మురికి నీరు పైపుల ద్వారా వచ్చుచున్నది. దీని వలన ప్రజలు అనారోగ్యమునకు గురి అవుచున్నారు. కావున పాడైపోయిన పాత పైపులను తీసివేసి, క్రొత్త పైపులను వేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

1. పిన్నల వారి వీధి, 2. గోపాల కృష్ణయ్య రోడ్డు, 3. పట్టాబి రామయ్య వీధి,
4. మందపాటి వారి వీధి, 5. ఆంజనేయ స్వామి గుడి వీధి, 6. పాటిబండ్ల వారి వీధి.

శ్రీ కాశీనాథ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

14/765- గవర్నరు పేటలో రాఘవయ్య పార్కు ఎదురుగా బీసెంట్ రోడ్డులోని ప్రతిరోజూ నిత్యం వందల సంఖ్యలో రాకపోకలు చేస్తుంటారు. ఇటీవల కట్టిన డివైడర్ వలన చుట్టూ తిరిగి రావాలంటే పాదచారులకు ముఖ్యముగా షాపింగ్‌కు వెళ్ళే మహిళలకు చాలా ఇబ్బందిగా వుంటుంది. ఈ స్థితిలో రాఘవయ్య పార్కు ఎదురుగా బీసెంట్ రోడ్డులోకి పాదచారులు వెళ్ళేందుకు వీలుగా మాంటిస్సోరి స్కూల్ వద్ద (రేడియో స్టేషన్ ఎదరుగా) వేసినట్లుగా డివైడర్ ఎత్తు తగ్గించి "మెట్టు" లాగా ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

15/766- నగములో అప్పుడప్పుడు సంభవించే అగ్ని ప్రమాదాల్ని గమనములో ఉంచుకొని ఫైరింజన్లకు కొన్ని ప్రాంతాల్లో "వాటర్ ఫిల్లింగ్ పాయింట్స్" ఏర్పాటు చేసినట్లుగానే కృష్ణలంక రిజర్వాయర్ వద్ద కూడా ఆ సౌకర్యము ఏర్పాటు చేయాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

16/767- కృష్ణలంకలో అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిమిత్తం లైన్లు ఏర్పాటు చేసేందుకు పనులు ప్రారంభిస్తున్నారు. డిమాండ్ నోటీసులు కూడా ఇస్తున్నారు. డ్రైనేజి పన్ను, కటింగ్ ఛార్జీల పేరిట చాలా భారం మోపుతున్నారు. ఆ ప్రాంత సామాజిక ఆర్థిక స్థితిగతులను గమనములో వుంచుకొని చెల్లిస్తున్న "పన్ను"లో వున్న వ్యత్యాసాని కనుగుణముగా డ్రైనేజి ఛార్జీలు నిర్ణయించాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

17/768- 54వ డివిజన్ అజిత్‌సింగ్ నగర్‌లో బ్లాక్ నెంబర్లు తెలియచేస్తూ రోడ్డు ప్రారంభములో సిమెంటు బోర్డులు ఏర్పాటు మరియు ప్రధాన రహదారి మొదట్లో డివిజను ప్లాను ఏర్పాటు చేయగలరు అని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

18/769- 43వ డివిజన్ దుర్గాపురములో గల పార్థసారధి వీధిని సిమెంట్ రోడ్డు వేయుటకు ప్రతిపాదన. ఇచ్చట డ్రైనేజీ ఫీజలు పూర్తిగా చెల్లించియున్నారు. వెంటనే సిమెంట్ రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

19/770- భావాజీ పేట 3వ లైనులో గల డోరు నెం.24-16-25A నుండి డోరు నెం.24-16-48 వరకు గల డ్రైనేజి పైపు లైను దెబ్బతిని అచ్చట ప్రజానీకం చాలా అసౌకర్యానికి గురి అగుచున్నారు. కావున సదరు లైనును మార్చుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పత్రి నాగేశ్వరరావు, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

20/771- 28వ డివిజన్ యందు ప్రియదర్శిని కాలనీ అంతర్గత రోడ్సు మరియు డ్రైన్లు అద్వానముగా ఉన్నవి. చిన్నపాటి వర్షము వచ్చిన తిరుగలేని పరిస్థితి ఉన్నది. కావున దయచేసి రోడ్లు, డ్రైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబరు గారి ప్రతిపాన:-

21/772- పాయకాపురం, రాజీవ్ నగర్ ప్రాంతములో లోగడ జరిగిన సర్వే ప్రకారము కొన్ని ఇండ్ల స్థలముల యందు ఇల్లు లేని కారణముగా కార్పోరేషన్ వారు తిరిగి స్వాదీనము చేసుకొనుటకుగాను ఒక అన్ - క్లైయిమ్డ్ లిస్ట్‌ను తయారు చేసినట్లుగా తెలిసినది. ఆ లిస్టు నందు పేర్కొన్న వారికి కూడా జి.ఓ.నెం.1542 ప్రకారము రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మునీర్ అహ్మద్, కో-ఆప్టెడ్ మెంబరు గారి ప్రతిపాదనలు:-

22/773- 10వ డివిజన్‌లో పాత చెక్ పోస్టు సెంటర్ నుండి డివిజన్ శివారు ప్రాంతమైన పండరీపురం వరకు గల సిరీస్ వెనుక రోడ్డుగా పిలవబడే రోడ్డు గోతులు పడి వాహనదారులతోపాటు నడిచి వెళ్ళే వారికి చాలా అసౌకర్యముగా ఉన్నది. ఈ రోడ్డు గుండా సుమారు ఇర్వై అంతర్గత రోడ్లలో నివసించు ప్రజలతోపాటు ఐదు పాఠశాలల పిల్లలు తమ రాకపోకలు సాగిస్తూ ఉంటారు. కావున రోడ్డును వెంటనే బాగు చేసి తారు (బి.టి.) రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/774- రఘు గార్డన్ మెయిన్ రోడ్డుతో పాటు టి.డి.పి. దిమ్మ ఉన్న రోడ్డులో చెట్ల కొమ్మలు కరంట్ వైర్లలోకి పెరిగి గాలి వీచునప్పుడు తీగలతో రాసుకొని తీగలు తెగి ప్రమాదాలు జరిగే ప్రమాదమున్నది. కావున వెంటనే కొమ్మలు నరికించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/775- రఘు గార్డన్‌లోని గౌ. శ్రీ రంగారావు మాస్టారు స్కూల్ సందులో చాలా మంది అండర్ గ్రౌండు డ్రైనేజి కనెక్షన్ కోసం రుసుము చెల్లించినప్పటికి ఇంత వరకు రోడ్డు మొత్తములో డ్రైనేజి కొరకు ఏ విధమైన పైపు లైనులు వేయలేదు. కావున వెంటనే అండర్ గ్రౌండు డ్రైనేజి పనులు చేపట్టవలసినదిగా కోరుచున్నాను.

25/776- స్వామి అయ్యప్పనగర్‌లోని సావార్కర్ రోడ్డు లోపల గల ఉమర్‌ఫారూఖ్ స్ట్రీట్‌లో డ్రైనేజి సదుపాయము లేక తరచు చుట్టు ప్రక్కల ఇళ్ళ వారి మధ్య గొడవలు జరుగుచున్నవి. అదే విధముగా పోలీసు రోడ్డులోని హనుమాన్ స్ట్రీట్‌లో సైడ్ డ్రైన్ నిర్మాణము సగం జరిపి, సగం ఆపివేసినారు. కావున ఈ రెండు చోట్ల సైడ్ డ్రైన్ నిర్మాణము చేపట్టుటకు మరియు పై రెండు రోడ్లు బాగా పాడైపోయినవి. కావున రోడ్లు నిర్మాణ పనులు చేపట్టవలసినదిగా కోరచూ ప్రతిపాదించుచున్నాను.

26/777- పాత చెక్‌పోస్టు సెంటర్ నుండి బెంజ్ సర్కిల్ వరకు చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి నిత్యం తమ అవసరాల నిమిత్తం అనేక వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. మూత్రశాలలు లేక చాలా ఇబ్బంధిగా ఉన్నది. కావున ఈ రెండు సెంటర్ల మధ్య ఎక్కువ జన సంచారం ఉన్న చోట మూత్రశాలలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

27/778- 1995 - 2000 మధ్య కాలములో షాజహాన్ ముసాఫిర్ ఖానా మరియు షాదీఖానా వద్ద గల బస్ స్టాప్‌కు ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు మన స్వాతంత్ర భారతదేశ మొట్ట మొదటి విద్యా శాఖ మంత్రిగా చేసిన స్వర్గీయ గౌ॥శ్రీ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ బస్‌స్టాప్ గాను, తారా పేట ఖబరస్తాన్ వద్ద గల బస్‌స్టాప్‌ను స్వాతంత్ర సమరయోధులు షౌకత్ అలీ మొహమ్మద్ అలి బస్‌స్టాప్‌గా నామకరణం చేయటం జరిగినది. వీరి పేర్లతో ఆయా రూట్‌లలో తిరిగే బస్సుల బోర్డులపై సూచించవలసినదిగా మరియు ఆయా ప్రదేశాలలో వీరి పేర్లను సూచిస్తూ ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆక్రమించి పోస్టరు అంటించుచున్నారు. అటువంటి వారిని గుర్తించి కఠినముగా శిక్షంచమని మరియు ఆయా శిలాఫలకాలను పెద్దగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

28/779- తారాపేట ఖబరస్తాన్‌లో చుట్టు ప్రక్కల దుకాణదారులు చెత్తవేయుచున్నారు. కావున గోడ ఎత్తును పెంచవలసినదిగాను చెత్త పారవేయువారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచుచున్నాను.

29/780- నిత్యం అనేక వేల మంది ముఖ్యముగా మహిళలు వస్త్రలతకు, కాళేశ్వర రావు మార్కెట్‌కు ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగించి తిరుగు ప్రయాణములో తారాపేట ఖబరస్తాన్ వద్దగల బస్‌స్టాప్‌కు చేరుకుంటారు. ఖబరస్తాన్ గోడ పొడవునా అనేక మంది సిగ్గువిడిచి మూత్ర విసర్జన చేయుట వలన దుర్గంధముతో పాటు మహిళలు ఆ కాస్తదూరం చాలా ఇబ్బందిగా నడిచి వెళ్ళవలసి వస్తున్నది. కావున అటువంటి వారికి జరిమానా విధించి అవసరం ఉన్నయెడల మూత్రశాల ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

30/781- 74వ రాజ్యాంగ సవరణ చట్ట ఆదేశానుసారం, కార్పొరేషన్ చట్టం 176 వ సెక్షన్ క్రింద 2వ రాష్ట్ర ఆర్థిక కమీషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం 1998 లో నియమించింది. అధ్యయనం, సంప్రదింపులు, చర్చల అనంతరం 2002 ఆగష్టులో స్థానిక సంస్థల ఆర్థిక పరిపుష్టికి పలు సిఫార్సులు చేశారు. అందులో పురపాలక సంఘాలు, నగరపాలక సంస్థలకు సంబంధించి 21 సిఫార్సులు చేయగా అందులో ఒకటి నిరాకరించి, ఆరును తదుపరి పరిశీలనకు వాయిదా వేసి, 14 సిఫార్సులు రాష్ట్ర ప్రభుత్వం 2002లో ఆమోదించింది. వాటిలో ప్రధానమైనవి:

1. నగరాలలో, పట్టణాలలో రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసే మోటారు వాహనాల పన్ను నుండి ప్రతి సంవత్సరం 10% అర్బన్ బ్యాంకు సంస్థలకు ఇవ్వాలి.
2. ప్రతి సంవత్సరం రూ. 165 కోట్ల రూపాయలను వివిధ మునిసిపాలిటీలకు , నగరపాలక సంస్థలకు జనాభా ప్రాతిపదికన మౌళిక సదుపాయల కల్పనకు చెల్లించాలి.
3. పట్టణాలు, నగరాలలో మంచినీరు, భూగర్భ మురుగునీటి పధకాల అమలుకు ప్రతి సంవత్సరము రూ. 177.5 కోట్ల రూపాయలను సహాయముగా ఇవ్వాలి.
4. ఇసుక వేలం పాటలో 75% ఇవ్వాలి.
5 చెత్త నుండి వర్మికల్చర్ (ఎరువులు) తయారు చేస్తున్నందున విజయవాడ నగరపాలక సంస్థకు ఒక కోటి రూపాయలు ప్రోత్సాహక బోనసుగా ఇవ్వాలి.

పైన ఆమోదించిన సహాయాలు 2002-2003 సంవత్సరము ను ండి రాష్ట్రములో అమలు జరగాలి.

రాష్ట్ర ప్రభుత్వము ఆమోదించిన పై సిఫార్సుల ప్రకారము మన నగరపాలక సంస్థకు దిగువ గ్రాంట్లు 4 సంవత్సరములకు విధిగా రావలసివున్నది.

1. మన నగరములో గత 4 సంవత్సరాలకు మోటారు వాహనాల పన్నుద్వారా రూ. 180 కోట్లకు పైగా రవాణాశాఖ వసూలు చేసింది . అందులో నుండి 10% అనగా రూ 18 కోట్ల రూపాయలు రావాలి.
2. నగర జనాభా ప్రాతిపదికన, మౌళిక వసతుల కల్పనకు సంవత్సరానికి రూ. 8.25 కోట్ల రూపాయల చొప్పున 4 సంవత్సరాలకు 33 కోట్లు రూపాయలు రావాలి.
3. మంచినీటి, భూగర్భ మురుగునీటి పధకాలకు పై దామాషాన సంవత్సరానికి రూ. 8.8 కోట్ల చొప్పున 4 సంవత్సరాలకు 35.40 కోట్లు రావాలి.
4. ఇసుక వేలంపాటల ఆదాయములో 75% చొప్పున రూ. 6 కోట్లు రావాలి.

5. వర్మికల్చరుకు ప్రోత్సాహ బోనసు క్రింద ఒక కోటి రూపాయలు రావాలి.

పై పద్దుల క్రింద 2002-2003 నుండి 2006-2007 వరకు 4 సంవత్సరాలకు రూ. 93.40 కోట్లు గ్రాంట్లు రావాలి.

ఇదిగాక కృష్ణా పుష్కరాల గ్రాంటు రూ. 10 కోట్లు రావాల్సివుంది. మొత్తం రూ.103.40 కోట్లు ఈ గ్రాంట్లలో నుండి గత 4 సంవత్సరాలలో ఏమీ రాలేదు.

రాజ్యాంగబద్ధంగా, చట్టపరంగా నగరపాలక సంస్థకు పై గ్రాంట్లు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయకపోవడం పట్ల నగరపాలక సంస్థ తీవ్ర ఆక్షేపణను తెలియచేస్తుంది. అప్పుల్లో ఆర్థిక యిబ్బందుల్లో ప్రస్తుతం వున్న నగరపాలక సంస్థకు తక్షణం రూ. 103.40 కోట్ల రూపాయలు బకాయి గ్రాంట్లను విడుదల చేయాలని డిమాండు చేస్తున్నాం.

ఈ సమస్య తీవ్రత దృష్ట్యా మరొకసారి రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని మేయరు గారి నాయకత్వాన అఖిలపక్ష ప్రతినిధి వర్గం త్వరలో కలుసుకొని, తగిన వత్తిడి తెచ్చి, నిధులను పొందుటకు తీవ్ర కృషి చేయాలని , ఈ కృషిలో స్థానిక శాసన సభ్యుల సహకారం కూడా పొందాలని తీర్మానాలు చెయ్యాలి.

ఈ తీర్మానాన్ని రాష్ట్రంలోని ఇతర నగరపాలక సంస్థల మేయర్లకు కూడా పంపుతూ ఆయా కార్పొరేషన్లలో తీర్మానాలు చేయవలసినదిగా కోరవల్సినదిగా ప్రతిపాదన.

శ్రీ డి.వి.రమణబాబు, 31వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

31/782- నగరపాలక సంస్థలో 5 వర్డు కమిటీలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఏర్పాటు కాబడినాయి. 1వ వార్డు కమిటీకి 3 వ సర్కిలు ఆఫీసులోను, 2వ వార్డు కమిటికి ఇందిరా గాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలోను, 3వ వార్డు కమిటికి కార్పొరేషన్ ప్రధాన కార్యాలయములోను, 4వ వార్డు కమిటికి 1వ సర్కిలు కార్యాలయములోను , 5వ వార్డు కమిటికి 2వ సర్కిలు కార్యాలయములోను, సత్యానాయణపురములోను కార్యాలయాలు ఏర్పాటు చేసారు.

1, 2 వార్డు కమిటి కార్యాలయాలు అనుకూలముగానే వున్నాయి. 3వ వార్డు కమిటి 1వ సర్కిలు కార్యాలయములోను , 4వ వార్డు కమిటికి 2వ సర్కిలు సత్యానాయణపురములోను , 5వ వార్డు కమిటి కార్యాలయము అజిత్‌సింగునగరులో గుజ్జుల సరళాదేవి కళ్యాణ మండపములోను ఏర్పాటు చేయుటకు అనువుగాను, అనుకూలముగాను ఉంటుంది. పై విధముగా ఉత్తర్వులు మార్చాలని ప్రతిపాదిస్తూ, 5వ వార్డు కమిటికి సింగ్‌నగరు మంచినీటి రిజర్వాయరు ఆవరణలో నూతన భవనము నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదన.

శ్రీ జి.కోటేశ్వర రావు, 29వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన :-

32/783- నగరములో తరచూ జరుగుచున్న అగ్ని ప్రమాదాల వలన , వందలాది అతి పేదలు తమ కష్టార్జితం తమ కళ్ళ ఎదురే భస్మీపటలం కావటం వారిని జీవితాంతం భాధిస్తుందనటంలో సందేహము లేదు. గత 20 సంవత్సరాలతో పోలిస్తే పూరి లేక తాటాకు ఇళ్ళ సంఖ్య బాగా తగ్గింది. అయినా అన్ని ప్రాంతాలలోను ఇంకా 4 వేలకు పైగా అగ్ని ప్రమాదానికి అనువైన

ఇండ్లు ఉండటవముతో ముఖ్యముగా వేసవి కాలములో ఎప్పుడు, ఎక్కడ ఏవిధంగా అగ్ని ప్రమాదం సంభవిస్తుందో అని భయభ్రాంతులైన పేద ప్రజలకు ఆ ప్రమాదము నుండి తప్పించలేమా అని ఆలోచించాలి.

ప్రతిసారి వందలాది పూరి ఇళ్ళు భస్మీపటలం కావడం పెద్దగా ప్రాణనష్టం లేకపోయినా ఆస్థి నష్టం లక్షల రూపాయలు దాటుటయే కాక కష్టార్జితం అంతా బూడిదగా మారుతోంది. ప్రభుత్వం ఇచ్చే చాలీచాలని పరిహారాలు, సేవా సంస్థలు ఇచ్చే తాత్కాలిక సహాయాలతో ఆ కుటుంబాలు మరల మామూలు స్థితికి రావాలంటే పదేళ్ళయినా చాలదు. ఇంత నష్టం జరగకుండా ఆపలేమా? ఈ ప్రమాదాలను పూర్తిగా నివారించితే, అటు పేద కుటుంబాలకు జరిగే తీవ్ర నష్టాలు , బాధలు అటు ప్రభుత్వానికి పరిహారం ఇచ్చే భారాలు తగ్గించేందుకు ఒక పధకము అవసరము.

1. అగ్ని అంటుకోని విధముగా పూరి ఇళ్ళమీద కొన్ని రకాల ద్రావాలు ప్రతి సంవత్సరము చల్లినట్లయితే అగ్ని అంటదు. ప్రమాదాలు నివారించగలం. ఈ పని మునిసిపల్ కార్పొరేషన్ చేపట్టవచ్చు.

2. పూరిళ్ళంటిని పూరి కప్పులకు బదులుగా అగ్ని అంటని రేకులను అన్ని ఇండ్లకు ఏర్పరచడం మొదటిదానికంటే ఖర్చులతో కూడినది. అయినా శాశ్వత పరిష్కారము కనుక దీనిపై నిపుణుల , అనుభవజ్ఞుల సలహాలు తీసుకొని తక్కువ ఖర్చుతో (రూఫ్) కప్పు మార్పిడి పద్ధతిని రూపొందించి మార్పుకు అయ్యే వ్యయములో 25% లబ్దిదారుడు భరించేలాగా, మిగతాది పార్లమెంటు , శాసన సభ్యుల నియోజకవర్గ అభివృద్ధి ఫండ్సు నుంచి వ్యయం చేసేలాగా పధకము అమలు జరపాలి.

ఇందుకు ఒక ప్రత్యేక కమిటీని ఏర్పరచి దాని ద్వారా ఈ పధకము అమలుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రతిపాదన.

<u>శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

33/784- 18వ డివిజన్‌లోని గిరిపురంలోని దొండపాటి ఏలియా గారి వీధిలో ఇప్పటి వరకు సైడు కాలువలు (డ్రైన్స్) ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

పై వీధిలోని ఇప్పటి వరకు సైడు కాలువలు లేకపోవుట వలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున దుర్గం రామచంద్రరావు గారి ఇంటి దగ్గర డోరు నెం.35-6-9 నుండి కుక్కల అజయ్ ఇంటి వరకు డోరు నెం.35-6-52 వరకు సైడు కాలువలు నిర్మించి ప్రజల ఇబ్బందిని తొలగించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

34/785- 18వ డివిజన్ పరిధిలో గల సిదార్ధనగర్, బ్యాంక్‌కాలనీ, టెక్నికల్ నగర్, రెవిన్యూ కాలనీ, బాడవ పేట, ఉడ్‌పేట, గిరిపురం, న్యూ గిరిపురం, నెహ్రూనగర్, క్రొత్త పాకలు మంచినీటి పైపులు చివర భాగములనందు (Dead ends) పైపులకు స్కవర్ వాల్ పిట్స్ (scavar wall pits) ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

18వ డివిజన్‌లో అన్ని మంచినీటి పైపులు (Dead ends) చివర భాగములు ఇప్పటి వరకు వాల్ పిట్స్ లేకపోవుట వలన పైపు చివర భాగములోకి మురికి చేరి త్రాగు నీరు కలుషితము అవుచున్నందు వలన ప్రతి నెల డస్టు వాటర్ తీసి వేయుట కొరకు అనువుగా (scavar wall pits) ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

35/786-విజయవాడ నగరము జనాభాపరముగా, అభివృద్ధిపరముగా ప్రజలు ఆర్థికముగాను, విద్యా రంగములోను ముందుకు వెళుచున్నారు. సగటు మనిషికి నిత్య అవసరాలుగా మారిన బీడీ, సిగరెట్, మద్యపానము మొదలయిన వాటికి ఖర్చు పెట్టడానికి వెనుకాడని పరిస్థితులలో ఇంటింటికి తిరిగి రూ.10 చెత్త పన్ను స్వీకరించుటలో ప్రజలకు నగరపాలక సంస్థ వలన అదనపు భారం కాదని మరియు చెత్తను కుండీలలో వేయటం కూడా అలవాటు చేసుకోలేని ప్రజలు చెత్తను డ్రైనేజీ కాలువలో వేసి మరుగునీరు నిలిచిపోయి దుర్గంధం మరియు దోమలు పెరగటానికి కారణమవుతున్న ఈ తరుణములో మునిసిపల్ కార్పోరేషన్ పరముగా ఆదాయం పెంచే మార్గాలుగా వున్న పన్నులు మరియు ఫీజుల పెంపుదల కార్యక్రమాలు చేపడుతున్న పరిపాలనా విధానాలను అందరము అంగీకరించే విధముగా కౌన్సిలు నందు తీర్మానాలు చేయటానికి సహకరించి ఆమోదించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

36/787- ప్రస్తుతం జరుగుచున్న మహాత్మాగాంధీ రోడ్డు విస్తరణలో 18వ డివిజన్ పరిధిలో నష్టపోవుచున్న వారికి నష్ట పరిహారము చెల్లించవలసినదిగానూ, విస్తరణకు గాను అవుచున్న ఖర్చు మొత్తం (బడ్జెట్ మొత్తము) ప్రతి సభ్యునికి తెలియపర్చుటకు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

37/788- కృష్ణాజిల్లా వీరులపాడులో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులు లేనందున సదరు కళాశాలను ఎత్తివేయుటకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిసినది. కావున సదరు ప్రభుత్వ కళాశాలను విజయవాడ నగరానికి తరలించాలని కోరుచున్నాను. విజయవాడ నగరంలో పేద విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం సదరు కళాశాలను నగరానికి తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

38/789- విజయవాడ నగరములో అనేక మంది పేద ప్రజలు నివసించుచున్నారు. సదరు ప్రజలకు వ్యక్తిగత మరుగుదొడ్లు లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున నగరపాలక సంస్థ ద్వారా వ్యక్తి గత మరుగుదొడ్లను నిర్మించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

శ్రీ షేక్ కరీముల్లా, 33వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

39/790- 33వ డివిజన్ యందు మక్కా మసీదు ఎదురు సందు నందు రోడ్డు, మెట్లు, డ్రైనేజి డ్యామేజి అయినవి. పెంటు సాహెబ్ సందు నందు రోడ్డు, డ్రైనేజి, కొట్టేటి కోటయ్య వీధిలో షరీఫ్ గారి సందు ప్రక్కన రోడ్డు డ్యామేజి అయినది. రోడ్డు, డ్రైనేజి, మెట్లు పూర్తిగా పాడైనందున మరల వేసి, డ్రైనేజి, మెట్లు రిపేర్లు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహాదేవు అప్పాజీ రావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

40/791- మన విజయవాడ నగరపాలక సంస్థ కార్యాలయం నందు సెలవు రోజులలో గాని, రాత్రి సమయములలో కూడా నగర పౌరులకు అత్యవసర సేవలు మరియు సమాచారము అందుబాటులో అండే విధముగా ఒక విభాగమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

41/792- 18వ డివిజన్‌లోని న్యూ గిరిపురములోని కొడాలి ఇశ్రాయేలు వీధిలోని క్రాస్ రోడ్డులో సైడ్ డ్రైన్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

ఈ క్రాస్ రోడ్డులో ఇప్పటి వరకు సైడ్ డ్రైన్స్ లేకపోవుట వలన ప్రజలు ఇబ్బంది పడుచున్నారు. కావున కె.సేతురు గారి ఇంటి దగ్గర డోరు నెం.35-5-6 నుండి మురళి గారి ఇంటి డోరు నెం. 35-2-14 చివరి వరకు సైడ్ డ్రైన్స్ వేసి ప్రజలకు సౌకర్యము కల్పించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

42/793- 18వ డివిజన్ పరిధిలోని ఉడ్‌పేట, బాడవపేట, నెహ్రూనగర్, కొత్తపాకలు, గిరిపురం, న్యూ గిరిపురం, రెవిన్యూ కాలనీ, బ్యాంక్ కలనీ, సిదార్ధ నగర్, టెక్నికల్ నగర్‌లోని సి.సి.రోడ్డులు, బి.టి.రోడ్డులు, సైడ్ మార్జిన్‌లో ఉన్న హైల్యాండ్స్‌ని, ఆ రోడ్లు పైన వున్న మట్టిని మరియు మట్టి దిబ్బలను తొలగించవలసినదిగా కోరుచున్నాను.

పై రోడ్లపై వున్న హైలాండ్స్ మరియు మట్టి వల్ల వర్ష(కాలము) పు నీరు మరియు డ్రైనేజి వాటర్ ఫ్లో అయినపుడు రోడ్లు మేద నీరు నిలిచిపోవుట వలన బి.టి.రోడ్లు పూర్తిగా పాడవుచున్నవి. కావున దీని వల్ల ప్రజలకు రాకపోకలయందు చాలా ఇబ్బందిపడుచున్నాను. కావున వెంటనే హైల్యాండ్స్‌ని, మట్టిని తొలగించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

43/794- 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోని త్రిపూర్ణపల్లి వారి వీధిలో గత 40 సంవత్సరముల క్రితం వేసిన 4 అంగుళాల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పైపు లైను పూర్తిగా పాడై మట్టితో నిండిపోయి ఉన్నవి. అచ్చట ప్రజలకు తీవ్ర అసౌకర్యము కలుగుచున్నది. కావున వాటి స్థానే క్రొత్తగా 9 అంగుళాల పైపులను వేసి ప్రజల ఇబ్బందులను తీర్చవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు.

నకలు:-స్థాయీ సంఘ ఛైర్‌పర్సన్ మరియు మేయరు గారికి,
,, కో-ఆప్టెడ్ మెంబర్లకు,
,, ఎక్స్-అఫిషియో మెంబర్లకు.
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-10.
,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

44/795- స్థానిక 18వ డివిజన్‌లోని మధు గార్డెన్స్ దగ్గర నుంచి మొగల్రాజపురం డొంక రోడ్డు వరకు అనగా ఉడ్‌పేట మీదగా వెళ్ళు రోడ్డుకు క్రొత్తగా సి.సి.రోడ్డు వేసియున్నారు. బి.యస్.జయరాజ్ గారి వీధి మొదటిలో ఉన్న కల్వర్టు బిళ్ళలు పూర్తిగా పాడైపోయి ఉండుటవలన తరుచూ ద్విచక్ర వాహనముల టైర్లు ఆ బిళ్ళల మధ్యన ఇరుక్కోని ఎక్సిడెంట్‌లు జరుగుచున్నవి. కావున ఆ కల్వర్టుకు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

45/796- స్థానిక 18వ డివిజన్‌లోని ఉడ్‌పేటలోని దాసరి సుందరరావు గారి ఇంటి దగ్గర ఉన్న కల్వర్టు బిళ్ళలు పాడై బెడ్స్ దెబ్బతిని, పూడిపోవుట వలన పారిశుద్యం పనులకు అటంకముగా ఉన్నది. కావున ఆ కల్వర్టుకు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

46/797- స్థానిక 18వ డివిజన్‌లోని ఉడ్‌పేటలోని రాబెటి అగ్నేసమ్మ ఇంటి దగ్గర 7వ నెంబరు అడ్డ రోడ్డుగా పిలువబడే వీధిలో బిడ్స్ కృంగిపోయి బిళ్ళలు లేకపోవుట వలన ద్విచక్ర వాహనములు మరియు కార్లు అందులో పడి చాలా ప్రమాదములు జరుగుచున్నవి. కావున ఆ కల్వర్టులు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

47/798- స్థానిక 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోని బుద్దాల కాంతయ్య గారి వీధిలో క్రొత్తగా సి.సి.రోడ్డు నిర్మించియున్నారు. ఆ రోడ్డును కలుపు మొదటి క్రాస్ రోడ్డు అయిన బుద్దాల ప్రభుదాస్ గారి ఇంటి వద్ద ఉన్న సైడు డ్రైన్స్ మీద ఎలాంటి కల్వర్టుగాని సిమెంటు బిళ్ళలు వేసియుండలేదు. తక్షణమే ఆ సి.సి.రోడ్డును మొదటి క్రాస్ రోడ్డు కలుపుచూ కల్వర్టు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మహదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

48/799- 38వ డివిజన్ నందు ముఖ్యముగా కొండ ప్రాంతములందు మరియు ఇతర ప్రాంతములలో మెట్లకు అడ్డుగా, నడవడానికి వీలు లేకుండా మంచినీటి మెయిన్ పైప్ లైన్స్, సబ్ లైన్స్ మరియు ఇతర లైన్‌లు అస్తవ్యస్తముగా వేయుటము వలన పాదచారులు ముఖ్యముగా వయోవృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచూ ప్రమాదముల బారిన పడుచున్నారు. కావున ఈ పైప్ లైన్లను ప్రజలకు ఇబ్బంది లేకుండా ఒక ప్రక్కన క్రమ పద్ధతిలో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

49/800- 16వ డివిజన్ స్థానిక చలసాని నగర్ జి.రాధా కృష్ణమూర్తి రోడ్డు మొదటి భాగమున ఐస్ ఫ్యాక్టరీ దగ్గర చలసాని వెంకటరత్నం గారి ఆర్చి నిర్మాణమును ఏర్పాటు చేసుకొనుటకు (వారి స్వంత ఖర్చులతో) అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

50/801- స్థానిక చలసాని నగర్‌లోని జి. రాధా కృష్ణమూర్తి రోడ్డు చివరి భాగమున కృష్ణానది కరకట్ట దగ్గర నుండి కనక దుర్గమ్మ వారధి వరకు కరెంట్ వీధి స్తంభాలు, దానికి కావలసిన లైట్లు సామగ్రి ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను మరియు వరదలు వచ్చినప్పుడు కట్టపైన చీకటిగాను, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు మరియు ఆకతాయిలు చీకటిలో అల్లర్లుచేస్తూ ఉంటారు. అందువలన వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

51/802- నగరములో వివిధ ప్రాంతాలలో నిర్మించబడిన "దోభీఖానాలు" పాడైపోయాయి. ఈ వృత్తిపై మనుగడ సాగిస్తున్న కుటుంభాలకు సరైన "దోభీఖానా" సౌకర్యము లేక ఇబ్బందులు పడటయేకాక ఆర్థిక వెసులబాటును కూడా కోల్పోవలసి వస్తుంది. కనుక శిధిలావస్థకు చేరుకున్న, పాడైపోయిన "దోభీఖానాల"ను పునర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/803- నగరములో అశ్లీల వాల్ పోస్టర్లు, అశ్లీల సాహిత్య నిర్మూలనకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

53/804- నగరపాలక సంస్థ పరిధిలో అనేక కమ్యూనిటి హాళ్ళు, పార్కుల కోసం కేటాయించిన స్థలాలు నిరుపయోగముగా వుండుటయేకాక, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారి స్థానికులకు ఇబ్బందులను కల్గిస్తున్నాయి. అటువంటి వాటిని వెంటనే ఉపయోగములోకి తెచ్చుకోవడానికి, పార్కుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

54/805- విజయవాడ నగరములోని వివిధ ఆసుపత్రులలో నిత్యము పోగయ్యే మెడికల్ వ్యర్థ పదార్థాలను ప్రజారోగ్యానికి భంగము కలగని రీతిలో నిర్మూలన చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

55/806- విజయవాడ నగరపాలక సంస్థలో కీలకమైన వివాదాస్పదమైన అంశాలపై లీజు దారులు, కాంట్రాక్టర్లతో కుదుర్చుకునే లీజు ఒప్పందము పత్రాలను కార్పోరేటర్లందరికీ పంపిణీచేయలని, తద్వారా పరిపాలనలో పారదర్శకత పెంచాలని, అవినీతిని తగ్గించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

56/807- నగరములో బుడమేరు వరదముంపుకు గురైన డివిజన్ల అభివృద్ధికి సత్వర చర్యలు గైకొనాల్సిందిగా కమీషనరును కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

57/808- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్ళు సక్రమంగా చేపట్టేందుకు, అసెస్మెంట్లలో అవకతవకలను అరికట్టేందుకు రెవిన్యూ యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

58/809- నగరములో విచ్చలవిడిగా సంచరిస్తున్న వీధి కుక్కలను సమర్ధవంతముగా నిర్మూలించేందుకు తగు చర్యలు తీసికోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

59/810- నగరపాలక సంస్థ డిస్పెన్సరీలలో మరియు హాస్పిటల్స్‌లో కనీస సౌకర్యాలను మెరుగుపరుస్తూ అత్యవసర మందులైన "రాబిస్ వ్యాక్సిన్" కూడా అందుబాటులో ఉండే విధముగా తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

60/811- విజయవాడ నగరపాలక సంస్థలో ఖాళీగా ఉన్న వివిధ విభాగాలకు రాష్ట్ర ప్రభుత్వము నుంచి అధికారులను మరియు సిబ్బందిని నియామకం చేయించేందుకు కమీషనరు వేగవంతమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా పరిపాలనా కుంటుపడకుండా చూడాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

61/812- 36వ డివిజన్ సుందరయ్య కొండ ప్రాంతములో తేళ్ళ సామ్యేలు గారి వీధిలో స్థానిక ప్రజల అవసర రీత్యా రిటైనింగ్ వాలు నిర్మాణం చేయడం జరిగినది. రిటైనింగ్ వాల్పై రహదారిగా ఉపయోగము కూడా జరుగుచున్నవి. కాని స్థానిక నివాసి రిటైనింగ్ వాల్‌పై రేకుల షెడ్డు అక్రమ నిర్మాణము చేయడము వలన రహదారికి ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున వెంటనే స్థానిక ప్రజలకు ఇబ్బందిగా ఉన్న ఆక్రమణలు తొలగించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/813- 36వ డివిజన్ గాంధీ బొమ్మ వద్ద నుండి నైజాం గేటు వరకు వర్షా కాలము డ్రైన్‌లో సిల్టు పేరుకుపోవడము వలన పెద్ద సరస్సువలె నీరు నిల్వ ఉంటుంది. దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున అందుకు కారణమైన డ్రైన్ సిల్టు పూర్తిగా తొలగించుటకు తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

63/814- 36వ డివిజన్ సుందరయ్య కొండ ప్రాంతము యూసుఫ్‌ఖాన్ ఇంటి వద్ద ఉన్న సైడు డ్రైన్ పూర్తిగా పాడైనవి. కావున వెంటనే డ్రైన్ రిపేర్లు చేయవలసినదిగా, పాత పద్దతి ప్రకారము ఉన్న సిమెంట్ శ్లాబు బిళ్ళలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

64/815- 36వ డివిజన్ యూసుఫ్ ఖాన్ వీధి కొండ ప్రాంతములో ఉన్న మెట్లు పాడైనవి. మెట్లు ప్రక్కన ఉన్న సైడు డ్రైన్ పగిలిపోయినవి. కావున వెంటనే మెట్లు రిపేర్లు, డ్రైన్స్ రెండు వైపుల రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

65/816-నగరములోని వివిధ కూడళ్ళలో ఉన్న ట్రాఫిక్ ఐలాండ్స్ రాకపోకలకు అవరోధము కల్పించే విధముగాను, ప్రజలకు అసౌకర్యముగాను ఉన్నందున వాటిని పరిశీలనచేసి తగు మార్పులు చేర్పులు చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

66/817- నగరములో పలు వీధులలో పాదచారులు నడుచుటకు ఫుట్‌పాత్‌లు లేకపోవడము వలన అనేక సమస్యలు తలఎత్తుతున్నాయి. కావున ప్రతి వీధిలోను ఫుట్‌పాత్‌లు ఏర్పాటుకు మరియు ఇప్పటికే ఉన్న ఫుట్‌పాత్‌ల రిపేర్లకు తగు చర్యలు గైకొనవలసినదిగా కోరడమైనది.

67/818- నగరములోని వివిధ వార్డులలో పిచ్చికుక్కలు స్వైర విహారము చేయడముతో అనేక మంది గాయలు పాలగుచున్నారు. మరికొన్ని చోట్ల కుక్కల బెడద తీవ్రముగా ఉన్నది. కావున వీధి కుక్కలను అరికట్టుటకు మరియు కుక్క కరిచిన భాదితులకు వైద్యసేవలు అందించుటకు నగరపాలక సంస్థ వైద్య కేంద్రాలు, ఆర్.సి.హెచ్.సెంటర్లలో యాంటీ రాబిస్ వ్యాక్సిన్ (ARV) అందుబాటులో ఉంచవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

68/819- నగరములో నడుస్తున్న అన్ని ఆర్.సి.హెచ్.సెంటర్ల నిర్వహణకు అవసరమైన గ్రాంటును విడుదల చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ మరియు ప్రభుత్వ గ్రాంటు కొన్ని కేంద్రాలకే పరిమితము చేసిన యెడల మిగిలిన కేంద్రాలను నగరపాలక సంస్థ సాధారణ నిధుల వినియోగము ద్వారా నిర్వహించుటకు ప్రతిపాదించుచున్నాను.

69/820- నగరపాలక సంస్థ ఇన్‌డోరు, అవుట్‌డోరు స్టేడియములలో క్రీడాకారుల నుండి వసూలు చేసే ఫీజులు పెంపు వలన వారికి ఇబ్బందులు ఏర్పడుతున్నందున, గత ఆరు నెలల్లో పెంచిన ఫీజులను తగ్గించి, గతములో ఉన్న ఫీజులనే యదాతధముగా కొనసాగించాలని ప్రతిపాదించుచున్నాను.

70/821- నగరపాలక సంస్థ నిర్మించబడిన షాపింగ్ కాంప్లెక్స్, మార్కెట్లు అన్నింటిలోను వినియోగదారులకు, వ్యాపారులకు అవసరమైన మరుగుదొడ్లు, మంచినీరు, పార్కింగ్ తదితర సౌకర్యాలను కల్పించుటకు, నిర్వహణకు తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

71/822- వికలాంగులకు వచ్చే పెన్షన్లను వారి ఇళ్ళ వద్దనే ఇచ్చే విధముగా తగు చర్యలు చేపట్టవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

72/823- మహాత్మాగాంధీ రోడ్డు విస్తరణలో ఆస్తులు కోల్పోయిన వారికి తగు నష్టపరిహారము (భూమి, కట్టడం) ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>

73/824- 23వ డివిజన్ పరిధిలో నున్న శివ శంకరపురం ఎలిమెంటరీ స్కూల్‌కు పాత 49వ డివిజన్ కార్పోరేటరుగా, మాజీ డిప్యూటీ మేయరుగా నగరానికి సేవలందించిన బర్మా సీతారామయ్య మున్సిపల్ కార్పోరేషన్ ప్రాధమిక పాఠశాలగా నామకరణము చేయాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

74/825- నగరపాలక సంస్థ పరిధిలో నున్న హై స్కూల్స్, య.పి.స్కూల్స్‌లలో కొన్నింటి స్థలాలు అన్యా క్రాంతమౌతున్నాయి. ఆ విధముగా ఉన్న పాఠశాలల్ని గుర్తించి నగరపాలక సంస్థ తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన

75/826- భారతదేశ చరిత్రలో ప్రప్రథముగా "మహాత్మ" బిరుదు పొందిన ఒక తేజస్వి జాతిరావ్‌పులే. డా. బి.ఆర్.అంబేద్కర్ గారి తండ్రి గ్గారైన రాంజి గారి గురువైన వెనకబడిన వర్గాల ప్రజల సంక్షేమం కోసం నిస్వార్థంతో పోరాడిన "మహాత్మ జోతిరావ్ పులే" గారి విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ రాజధానిగా పేరొందిన విజయవాడ నగరములోని కృష్ణలంక, రాణిగారితోట దగ్గర గల "కనకదుర్గ వారధి" సెంటర్ ట్రాఫిక్ ఐలాండ్‌లో గ్రీనరీ మధ్యలో ప్రతిష్టాపన చేయవలసినదిగా కౌన్సిల్‌ను కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

76/827- మన నగరపాలక సంస్థ వసూలు చేస్తున్న ఇంటి పన్నులో 1 రూపాయికి రూ.0.08 పైసలు చొప్పున గ్రంధాలయ పన్ను వసూలు చేసి, జిల్లా గ్రంధాలయ సంస్థకు చెల్లించుచున్నాము. ఈ విధముగా వసూలు చేసిన గ్రంధాలయ పన్ను మన గ్రంధాలయ సంస్థ వారికి షుమారు 7 కోట్ల రూపాయాలు బకాయిలు గ్రంధాలయ పన్ను చెల్లించవలసి యున్నదని తెలుస్తున్నది. మనం చెల్లించవలసిన పన్నుతో నగరపాలక సంస్థ పరిధిలోనే యీ మొత్తము ఖర్చు చేయవలసినదిగా మనం ఇదివరలో కోరగా వారు అంగీకరించినట్లు తెలియుచున్నది. నగరపాలక సంస్థ పరిధిలో జిల్లా గ్రంధాలయ సంస్థ వారు నిర్వహిస్తున్న ఐదు గ్రంధాలయములలో మూడు గ్రంధాలయాలు సొంత భవనాలు, రెండు గ్రంధాలయాలు అద్దె భవనాలలో నడుస్తున్నవి. నగరములోని వివిధ ప్రాంతాలలో ఇంకా ఐదు గ్రంధాలయాలు ఏర్పాటు చేయుటకు కావలసిన స్థలమును నగరపాలక సంస్థ కేటాయించిన యెడల ఐదు గ్రంధాలయాలకు భవనములు నిర్మించి గ్రంధాలయాలు నిర్వహిస్తామని గ్రంధాలయ సంస్థ వారు ప్రకటన చేసినారనియు అదువలన నగరములో ఐదు ప్రాంతాలకు నగరపాలక సంస్థకు సంబంధించిన ఖాళీ స్థలములో గ్రంధాలయ సంస్థకు కేటాయించవలసినదిగానూ, మా 45వ డివిజన్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎల్.ఐ.సి.కార్పోరేషన్ ఉద్యోగులు, బ్యాంకు ఉద్యోగులు మరియు పేద మధ్య తరగతి విద్యార్థులు, నిరుద్యోగులు నివసిస్తున్నందున ఒక గ్రంధాలయముకు కార్పోరేషన్‌వారి స్థలమును కేటాయించుటకు తీర్మానించవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

77/828- 45వ డివిజన్‌లోని రోడ్లు 10 సంవత్సరముల క్రితం నిర్మించినందున తారు రోడ్లు మరియు మట్టి రోడ్లు ఈ సంవత్సరములో పడిన భారీ వర్షాలకు గుంటలు పడి రోడ్లు పాడైపోయినవి. కావున డివిజన్‌లో పడిన గుంటలు పూడ్చి ప్యాచ్‌వర్క్ చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

78/829- 45వ డివిజన్‌లో పలు వీధులలో ఇప్పటి వరకు సైడ్ డ్రైన్స్ నిర్మించనందున గృహములలో వాడే నీరు, వర్షపు నీరు ఇళ్ల ముందు నిలిచి దోమలు అభివృద్ధిచెంది ప్రజలు రకరకాల అనారోగ్యాలకు గురవుతున్నారు. కావున ప్రజలు అనారోగ్యానికి గురవ్వకుండా డివిజన్‌లో లేని చోట్ల సైడు డ్రైన్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

79/830- 45వ డివిజన్‌లో పలు వీధులలో మంచి నీటిని సప్లై చేయుటకు పైపు లైన్లు లేకపోవడం వలన కొత్త కుళాయి కనెక్షన్ కావలసినవారు వాటర్ సప్లై ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున డివిజన్‌లో పైపులైన్లు లేని చోట్ల నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

80/831- 45వ డివిజన్‌లో పలు చోట్ల కరెంటు స్తంభాలు ఉండి లైట్లు బిగించలేదు, పలు వీధులలో కరెంటు స్తంభాలు లేవు, కొన్ని వీధులలో మూడవ వైరు (కండక్టరు లైను) లేక వీధి దీపాలు అమర్చలేకపోతున్నారు. లైట్లు లేక చీకటిగా ఉండి కొన్నిచోట్ల అసభ్యకరమైన కార్యకలాపాలు, రాత్రిళ్లు ట్యూషన్ నుండి వచ్చే విద్యార్థినీలను ఈవ్ టీజింగ్ చేయుట జరుగుతున్నవి. రోడ్డు ప్రక్కన ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలలో పిచ్చి చెట్లు గుబురులుగా పెరగటం వలన తిరుగుతున్న విష సర్పాలకు (పాములు) భయపడుట, లైట్లు లేక చీకటిగా ఉండి దొంగతనములు కూడా జరుగుతున్నందువలన లైట్లు లేని చోట్ల ప్రజల సౌకర్యార్థం కోసం వీధి దీపాలు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

81/832- 45వ డివిజన్ మధురానగర్‌లో డా.కె.ఎల్.రావు రైల్వే స్టేషన్ ముందు రోడ్డులో రైళ్ళకోసం నగర ప్రజల రాకపోకలు ఎక్కువ అయినవి. కావున ప్రయాణికులు, ప్రజలు సౌకర్యార్థం రైల్వే స్టేషన్‌కు ముందున్న మెయిన్‌రోడ్డు విస్తరించి ఉన్నందున రోడ్డు మధ్యలో డివైడర్ నిర్మించి సెంట్రల్ లైటింగు మరియు గ్రీనరీ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ షేక్ నాసర్ వలీ, యం.యల్.ఏ., విజయవాడ పశ్చిమ శాసన సభ్యుల వారి ప్రతిపాదన

82/833- 53వ డివిజన్ ఇంటి నెం.42-2-21/12, అహ్మద్ వీధి, రామక్రిష్ణాపురం నందు విధ్యుత్ లైను వేయు నిమిత్తం కరెంటు స్తంభం వేసి చాల కాలము అయినది. కాని నేటి వరకు విధ్యుత్ లైన్లు వేయలేదు.

ఈ విషయములో వెంటనే విధ్యుత్ లైను వేయించుటకు కౌన్సిల్ ద్వారా తెలియపరచవలసినదిగా మిమ్ములను కోరుచున్నాను. ఈ ప్రాంతములో ఈ సమస్య చాలా కాలము నుండి అపరిష్కృతముగా యున్నది. కావున సత్వర పరిష్కారము చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

83/834- గొల్లపాలెం గట్టు వాటర్ ట్యాంక్ ఏరియాలో వున్న ఈ క్రింది సందులలో విధ్యుత్ స్థంభాలకు మూడో వైరు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1.లంకే కోటేశ్వర రావు సందు, 2. బోర దాలప్ప సందు, 3. బోయి దుర్గారావు సందు, 4. గంజిరిబోయిన చంటయ్య సందు, 5. మాడుగుల శ్రీనివాసరావు సందు, 6. షేక్ హుస్సేనమ్మ సందు.

84/835- 37వ డివిజన్‌లో ఉన్న కె.బి.యన్.కాలేజీ ప్రక్క కూరగాయల మార్కెట్‌కు రాత్రి వెళ్ళు సమయములో అసాంఘిక కార్యక్రమాలకు నిలయముగా ఉంది. కావున నైట్ వాచ్‌మెన్‌ని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

85/836-ఇంటి కుళాయిలకు నీటి ఛార్జీలను నెలకు రూ.80/-ల నుండి రూ.100/-లకు పెంచుతూ కౌన్సిల్ చేసిన తీర్మానము నెం.57 (2005వ సంవత్సరము) ను రద్దుపర్చవలసినదిగాను, గతంలోవలె నెలకు రూ.80/-లు మాత్రమే వసూలు చేయవలసిందిగాను, యస్.యస్.డి.పి., మరియు తెల్ల కార్డులు కల్గిన పేదలకు నెలకు రూ.40/-లు మాత్రమే వసూలు చేయుటకు ప్రతిపాదించడమైనది.

86/837- మంచినీటి పంపిణీ వ్యవస్థాపన మరియు నిర్వహణకు అవుట్ సోర్సు చేయుటకు అవకాశం కల్పిస్తూ చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.57 (2005వ సంవత్సరము)ను రద్దుపర్చుటకు ప్రతిపాదించడమైనది.

87/838- ఏ గృహములోనైనా 3 పోర్షన్లు మరియు అంతకంటే ఎక్కువ పోర్షన్లు లేదా 2000 చ॥ అడుగులు మించి ప్లింత్ ఏరియా ఉన్న గృహములకు నీటి మీటర్లు బిగించుటకు అవకాశం కల్పిస్తూ చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.57 (2005వ సం.ము) ను రద్దు చేయవలసిందిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ ఎరుబోతు రమణారావు, 52వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-</u>

88/839-54వ డివిజన్ వడ్డు కాలనీ నందు గత 40 సం.ములుగా బ్లాకు నెం.94-99, మరియు విజయవాడ వడ్డు కాలనీకి సంబంధించి 113 కాలనీ వాసులందరూ కలసి షుమారు 10,000 మంది నివాసము ఉంటున్నారు. ఐతే వారందరూ గతంలో మన కార్పొరేషన్ ఖాళీ స్థలంలో గంగానమ్మ వారి దేవస్థానం నిర్మించుకున్నారు. దానికి అయినటువంటి మొత్తం ఖర్చు వారి సొంత నిధులతో నిర్మాణం చేపట్టడం జరిగినది. ప్రస్తుతం వారు పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఆ ప్రాంతంలో శుభకార్యం జరుపుకొనుటకు సరైన వసతులు లేక రోడ్ల మీదనే శుభకార్యములు చేసుకొనలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. వేల రూపాయలు అద్దె చెల్లించి కళ్యాణ మండపంలో అద్దెకు తీసుకొనే ఆర్థిక స్థోమత వారికి లేదు. కావున గంగానమ్మ దేవస్థానం ప్రక్కనే మన కార్పొరేషన్‌కు చెందినటువంటి షుమారు 300 చ॥ గజముల స్థలాలను గంగానమ్మ వడ్డెర సంక్షేమ సేవా సంఘం సొసైటీ లిమిటెడ్ నెం.31/203 బ్లాకు నెం.94-99 సింగ్‌నగర్‌కు చెందిన వడ్డెర రాజులకు మన కార్పొరేషన్ స్థలం కేటాయిస్తే, వారి సొంత నిధులతో కళ్యాణ మండపం నిర్మించుకొంటారు. కావున వారికి స్థలం కేటాయించవలసిందిగా ప్రతిపాదించు చున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

89/840-నగరపాలక సంస్థలో భూగర్భ మురుగునీటి పారుదల, మంచినీటి సరఫరా, వెహికల్ డిపో, వీధి దీపాల ఆపరేషన్ మరియు మెయిన్‌టనెన్స్ అవుట్ సోర్సు చేయుటకు ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రస్ట్ పిలుచుటకు, టెండర్లు పిలుచుటకు, కొన్ని పనులను B.O.O.T. సిస్టమ్ ద్వారా చేపట్టుటకు, M.O.V. కుదుర్చు కొనుటకు కమీషనర్ గార్కి అధికారం కల్పిస్తూ తీర్మానించిన కౌన్సిల్ తీర్మానము నెం.58 (2005వ సం.ము)ను రద్దుపర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

90/841-నగరములోని వివిధ ప్రాంతాలలో భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు పొందుటకు వసూలుచేయు విరాళములు మరియు కనెక్షన్ ఛార్జీలు తదితరాలను పెంచుతూ చేసిన కౌన్సిల్ తీర్మానము నెం.72 (2005వ సం.ము) ను రద్దుపర్చవలసినదిగాను, పాత విరాళములు, ఛార్జీలను వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

91/842-క్రీడాభివృద్ధి కొరకు నగరపాలక సంస్థ ఏర్పరచిన అవుట్ డోర్ - ఇండోర్ స్టేడియంలు, జిమ్‌లు, స్విమ్మింగ్ పూల్స్‌లలో వసూలు చేయు మెంబర్ షిప్ ఫీజులు పెంచుతూ కౌన్సిల్ చేసిన తీర్మానము నెం.52 (2005వ సం.ము) రద్దుపర్చవలసినదిగాను, పాత రేట్లనే వసూలు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

**92/843**–నగరపాలక సంస్థ పన్నులకు సంబంధించిన డిమాండ్, కలెక్షన్, బ్యాలెన్స్ రిజిష్టర్లు, సమాచారం నిర్వహించడంలోను జరుగుచున్న లోపాలను, అవకతవకలను పరిశీలించుటకు, మెరుగైన చర్యలు చేపట్టుటకు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ మీసాల రాజేశ్వర రావు, **48**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**93/844**–విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహణలో ఉన్న రెండు మహా ప్రస్థాన వ్యాన్లు ఒకటి **1986**వ సంవత్సరములో కొనుగోలు చేయగా, మరొకటి **1993**వ సంవత్సరములో కొనుగోలు చేశారు. అయితే నగరంలో అనేక అనాధ శవాలు రోజుకు **20–25** లోపు వరకు చనిపోవటం వలన ఒకే వ్యాను పూర్తిగా అనాధ శవాలకు వినియోగించటము, మరొక ప్రక్క నగరములో పేద, మధ్య తరగతి ప్రజలు చనిపోవుట వలన, రెండవ వ్యాను రిపేరు వలన సరిగ్గా పనిచేయకపోవటము వలన చాలా అసౌకర్యంగా వున్నందున వీటి స్థానములో రెండు వ్యాన్లు కొనుగోలు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ యస్.పి. గ్రిటన్, **18**వ వార్డు, శ్రీ దోనేపూడి శంకర్, **49**వ వార్డు, శ్రీమతి పి.లలిత,43వ వార్డు, శ్రీమతి కె.విమల కుమారి,13వ వార్డు, శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ వార్డు, శ్రీ బి.యస్.జానా రెడ్డి, 56వ వార్డు మరియు శ్రీ పి.నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:–</u>

**94/845**–విజయవాడ నగర పరిధిలో గల రామలింగేశ్వర్ నగర్ నందు కృష్ణా నది ఒడ్డున ఎన్.టి.యస్. నెం.**4** నందు షుమారు **10** ఎకరముల ఖాళీ స్థలం కలదు. ఆ యొక్క ఖాళీగా వున్న స్థలములో **6** ఎకరములు దళిత క్రైస్తవ, క్రైస్తవులకు స్మశాన వాటిక కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ డి.వి.రమణబాబు, **31**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**95/846**–విజయవాడలో రోడ్ల విస్తరణ అంశం అధికారుల ఇష్టారాజ్యంగా మారింది. ప్రజలను, ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను ఏ మాత్రం పరిగణలోకి తీసుకోకుండా అధికారులు తమ గుత్తాధిపత్యంగా రోడ్ల విస్తరణను జరుపుతున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ అభివృద్ధిలో, రోడ్ల విస్తరణలో కలెక్టర్ పాత్ర ఏమిటి, అధికారాలు ఏమిటి? అనేది ఎవరికీ తెలియడం లేదు. రోడ్ల విస్తరణ జరిగినపుడు నష్ట పరిహారం చెల్లింపులో కూడా అసమానతలు చోటుచేసుకుంటున్నాయి. బాధితుల ఆవేదనను అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. నగరాభివృద్ధికి రోడ్ల విస్తరణ ఎంత అవసరమో, అదే సమయంలో మానవీయ కోణాన్ని కూడా పరిగణలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఉదాహరణకు ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు విస్తరణ వల్ల అనేక మంది పేద, మధ్య తరగతి ప్రజలు రోడ్డునపడ్డ పరిస్థితులు ఉన్నాయి. వీటన్నిటినీ పరిగణలోకి తీసుకొని చట్టపరమైన నిబంధనల ప్రకారం అధికారులు వ్యవహరించాలని, ప్రజా ప్రతినిధుల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీమతి చిలకా సలోమి, **35**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–</u>

**96/847**–కృష్ణానది ఒడ్డున గల రామ లింగేశ్వర్ నగర్ నగరపాలక సంస్థ పరిధిలో మన యొక్క కార్పొరేషన్‌కు **10** ఎకరముల స్థలము కలదు. ఎన్.టి.యస్. నెం.**4**, బ్లాకు నెం.**3**. కావున ఆ యొక్క స్థలములో **6** ఎకరములు క్రైస్తవులకు మరియు దళిత క్రైస్తవులకు స్మశాన వాటికగా కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

ఈ యొక్క **10** ఎకరాల ఖాళీ స్థలమునకు ఎదురుగా హిందూ స్మశాన వాటిక కలదు. ఆ యొక్క ప్రక్క స్థలములో క్రైస్తవ స్మశానమునకు కేటాయించినచో క్రైస్తవ సంఘ పెద్దలు మరియు సంస్థల వారు మనము కేటాయించినచో ఆ యొక్క స్థలమునకు ప్రహరీ గోడ వారే నిర్మించుకొనుటకు

చెప్పియున్నారు. శ్రీ గౌరవనీయులైన మునిసిపల్ శాఖా మంత్రి వర్యుల వారికి విన్నవించుకొనడం జరిగినది. వారే ప్రహరీ కట్టుకొనుటకు అంగీకరించినారు. కావున స్థలము కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.దాస్ ప్రకాష్, **16**వ వార్డు మరియు
శ్రీ యం.రాజేశ్వర రావు, **48**వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

**97/848-** కృష్ణా నది ఒడ్డున ఎస్.టి.యస్. నెం.**4** నందు మూడవ బ్లాకులో రామలింగేశ్వర నగర్ నందు నగరపాలక సంస్థ యొక్క స్థలము షుమారు **10** ఎకరములు కలదు. అందు ముందు భాగములో హిందూ స్మశానము కలదు. విజయవాడ తూర్పు, ఉత్తర ప్రాంతములో నివశించుచున్న క్రైస్తవులకు స్మశాన వాటికలు లేక చనిపోయిన తమ వారిని పూడ్చిపెట్టుటకు స్థలము లేక చాలా ఆందోళనకు గురియగుచున్నారు. కనుక ఈ స్థలము చివరి భాగము అనగా దక్షిణ – పశ్చిమ దిక్కులలో కృష్ణా నదిని ఆనుకొని క్రైస్తవ స్మశాన వాటికకు **6** ఎకరముల స్థలము కేటాయించి స్మశాన వాటికను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము. గౌరవ పురపాలక శాఖామాత్యులు సందర్శించి క్రైస్తవులకు శ్మశానవాటిక నిర్మించవలసినదిగా అధికారులను కోరియున్నారు.

శ్రీ అబ్దుల్ ఖాదర్, 27వ వార్డు, శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్,14వ వార్డు మరియు
శ్రీ యం.అప్పాజీ రావు,38వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదన:-

**98/849-** కృష్ణా నది ఒడ్డున రామలింగేశ్వర నగర్‌లో డంపింగ్ యార్డులో సుమారు **10** ఎకరముల స్థలము కలిగి వున్నది. ఆ ఖాళీ స్థలములో క్రైస్తవ, దళిత క్రైస్తవులకు సమాధుల దొడ్డి (బరియల్ గ్రౌండ్) ను ఒక **6** ఎకరములను కేటాయించవలసినదిగా కోరుచున్నాను.

అట్టి కేటాయించిన ఆ యొక్క స్థలమునకు క్రిష్టియన్ సంఘము వారు అందరు కలసి ఆ యొక్క **6** ఎకరముల స్థలమునకు ప్రహరీ గోడ కట్టుకొని, అభివృద్ధిపర్చుకొనుటకు ముందుకు వచ్చినారు. కావున **6** ఎకరములు బరియల్ దొడ్డికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

దీ.**30-01-2006** సోమవారము ఉదయము గం.**10.30** ని॥ లకు జరుగు
సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

99/850- దీ.20-01-2006 తేది గల మెమో నెం.3946/కె2/2005-3 ద్వారా ప్రభుత్వము వారు గుంటూరు జిల్లా అంగలకుదురు జిల్లా పరిషత్ హై స్కూలులో సెకండరీ గ్రేడ్ టీచరుగా పనిచేస్తున్న శ్రీమతి టి.కనకదుర్గా దేవి గారిని విజయవాడ కార్పోరేషను స్కూలునకు బదిలీ కోరియున్నారనియు, సదరు విషయములో కార్పోరేషను ఆమోద తీర్మానముతో తమకు తెలియచేయవలసినదిగా కోరియున్నారు.

టీచరుల జీత భత్యములను ప్రభుత్వము చెల్లించుచున్నందున సదరు టీచరు గారి బదిలీను అంగీకరించవచ్చును. సదరు విషయముపై తగు నిర్ణయము కొరకు కార్పోరేషను వారిని కోరుతూ వ్రాయబడిన ఆఫీసు వారి ప్రతిపాదనను చదవడమైనది
(ఆర్.కె3-35968/2003)

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

తేది: 03-01-2006

శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**93/844**- విజయవాడ నగరపాలక సంస్థ నిర్వహణలో ఉన్న రెండు మహా ప్రస్థాన వ్యాన్లు ఒకటి 1986వ సంవత్సరములో కొనుగోలు చేయగా, మరొకటి 1993వ సంవత్సరములో కొనుగోలు చేశారు. అయితే నగరంలో అనేక అనాథ శవాలు రోజుకు 20-25 లోపు వరకు చనిపోవటం వలన ఒకే వ్యాను పూర్తిగా అనాథ శవాలకు వినియోగించటము, మరొక ప్రక్క నగరములో పేద, మధ్య తరగతి ప్రజలు చనిపోవుట వలన, రెండవ వ్యాను రిపేరు వలన సరిగ్గా పనిచేయకపోవటము వలన చాలా అసౌకర్యంగా వున్నందున వీటి స్థానములో రెండు వ్యాన్లు కొనుగోలు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**93/844** - ప్రతిపాదనను ఆమోదించడమైనది.

తేది: 03-01-2006

శ్రీ యస్.పి. గ్రిటన్, 18వ వార్డు, శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు, శ్రీమతి పి.లలిత, 43వ వార్డు, శ్రీమతి కె.విమల కుమారి, 13వ వార్డు, శ్రీ జి.కోటేశ్వరరావు, 29వ వార్డు, శ్రీ బి.యస్.జానా రెడ్డి, 56వ వార్డు మరియు శ్రీ పి.నాగేశ్వర రావు, 28వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

**94/845**- విజయవాడ నగర పరిధిలో గల రామలింగేశ్వర్ నగర్ నందు కృష్ణా నది ఒడ్డున ఎన్.టి.యస్. నెం.4 నందు షుమారు 10 ఎకరముల ఖాళీ స్థలం కలదు. ఆ యొక్క ఖాళీగా వున్న స్థలములో 6 ఎకరములు దళిత క్రైస్తవ, క్రైస్తవులకు స్మశాన వాటిక కేటాయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

**94/845** - రామలింగేశ్వర నగర్ నగరపాలక సంస్థ పరిధిలో వున్న ఎన్.టి.యస్. నెం.4, బ్లాకు నెం.3 నందు స్థలం పరిశీలన జరిపి విజయవాడ క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక వారితో సంప్రదింపులు జరిపి వారి అభీష్టం మేరకు క్రైస్తవులకు మరియు దళిత క్రైస్తవులకు స్మశాన వాటికను కేటాయించవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

శ్రీ యస్.పి.గ్రిటన్, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

విజయవాడ నగరపాలక సంస్థ 'కౌన్సిల్' వారు తీర్మానమునకు నకలు

44/795- స్థానిక 18వ డివిజన్‌లోని మధు గార్డెన్స్ దగ్గర నుంచి మొగల్రాజపురం డొంక రోడ్డు వరకు అనగా ఉడ్‌పేట మీదగా వెళ్ళు రోడ్డుకు క్రొత్తగా సి.సి.రోడ్డు వేసియున్నారు. బి.యస్.జయరాజ్ గారి వీధి మొదటిలో ఉన్న కల్వర్టు బిళ్ళలు పూర్తిగా పాడైపోయి ఉండుటవలన తరుచూ ద్విచక్ర వాహనముల టైర్లు ఆ బిళ్ళల మధ్యన ఇరుక్కొని ఎక్సిడెంట్‌లు జరుగుచున్నవి. కావున ఆ కల్వర్టుకు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

45/796- స్థానిక 18వ డివిజన్‌లోని ఉడ్‌పేటలోని దాసరి సుందరరావు గారి ఇంటి దగ్గర ఉన్న కల్వర్టు బిళ్ళలు పాడై బెడ్స్ దెబ్బతిని, పూడిపోవుట వలన పారిశుద్యం పనులకు అటంకముగా ఉన్నది. కావున ఆ కల్వర్టుకు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

46/797- స్థానిక 18వ డివిజన్‌లోని ఉడ్‌పేటలోని రాబెటి అగ్నేసమ్మ ఇంటి దగ్గర 7వ నెంబరు అడ్డ రోడ్డుగా పిలువబడే వీధిలో బిడ్స్ కృంగిపోయి బిళ్ళలు లేకపోవుట వలన ద్విచక్ర వాహనములు మరియు కార్లు అందులో పడి చాలా ప్రమాదములు జరుగుచున్నవి. కావున ఆ కల్వర్టులు సి.సి.బెడ్స్‌తో సి.సి.కల్వర్టుతో మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

47/798- స్థానిక 18వ డివిజన్‌లోని నెహ్రూనగర్‌లోని బుద్దాల కాంతయ్యా గారి వీధిలో క్రొత్తగా సి.సి.రోడ్డు నిర్మించియున్నారు. ఆ రోడ్డును కలుపు మొదటి క్రాస్ రోడ్డు అయిన బుద్దాల ప్రభుదాస్ గారి ఇంటి వద్ద ఉన్న సైడు డ్రైన్స్ మీద ఎలాంటి కల్వర్టుగాని సిమెంటు బిళ్ళలు వేసియుండలేదు. తక్షణమే ఆ సి.సి.రోడ్డును మొదటి క్రాస్ రోడ్డు కలుపుచూ కల్వర్టు నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

Council Ageda 88K – Jan. 2006

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

100/851- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ''రాజీవ్ గృహ కల్ప మరియు వాంబే పథకము''లకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న సందర్భముగా విజయవాడ నగరములో బలహీన వర్గాల మరియు పేద వర్గాలకు ''రాజీవ్ గృహ కల్ప మరియు వాంబే పథకము''ల ద్వారా గృహములు నిర్మించుటకు నగరం చుట్టు ప్రక్కల ప్రాంతాలలో 200 ఎకరాలు ఎక్విజిషన్ ద్వారా సేకరించుటకుగాను గౌ॥ శ్రీ లగడపాటి రాజగోపాల్, యం.పి., గారు వారి లేఖ ది.30-01-2006 ద్వారా కోరియున్నారు. కాన ఇందు విషయములో కమీషనరు గారు తగు చర్యలు తీసుకొనుటకు కౌన్సిల్ వారిని కోరిన ఆఫీసు సూచన చదవటమైనది.

Council Ageda 88K(2) – Jan. 2006

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన
1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి
స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబర్;
శ్రీ మీసాల రాజేశ్వర రావు, 48వ వార్డు మెంబర్; శ్రీ సిహెచ్.బాబూరావు, 55వ వార్డు మెంబర్;
శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గార్ల చే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

101/852- ది.29-01-2006 ఆదివారం అర్థ రాత్రి అకస్మాత్తుగా బీసెంట్ రోడ్డులో బారికేడ్లు నిర్మించినారు. ఈ బారికేడ్లు వలన ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురి అగుచున్నారు. కావున సదరు బారికేడ్లను వెంటనే తొలగించవలసినదిగా ప్రతిపాదన.

(సం.) ఇ. అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

**దిః30-01-2006 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన**
**విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్**

సంతాప తీర్మానములుః-

1) మాజీ శాసన సభ్యులు (తిరువూరు నియోజకవర్గము) శ్రీ వక్కలగడ్డ ఆదామ్ మృతి పట్ల ఈ కౌన్సిల్ తీవ్ర సంతాపాన్ని తెలియజేయుచూ వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

:: 2 ::

2) ఉత్తమ గ్రామ సర్పంచిగా ప్రభుత్వంచే అవార్డు పొందిన మహిళా నాయకురాలు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా॥ శ్రీ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారి తల్లి జయమ్మ మృతిపట్ల ఈ కౌన్సిల్ తీవ్ర సంతాపాన్ని తెలియజేయుచూ, వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ తీర్మానించడమైనది.

3) జాతిపిత మహాత్మా గాంధీ 58వ వర్ధంతి సంతాపము

**1/752** - ధృవపర్చడమైనది.

**2/753** - ప్రశ్నలు - సమాధానములు

**3/754** - ఆమోదించుచూ, జిల్లా విద్యా శాఖాధికారి ద్వారా రాష్ట్ర ప్రభుత్వమునకు పంపవలసినదిగా తీర్మానించడమైనది.

**4/755** - ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

**5/756** - ప్రతిపాదన ఉపసంహరించుకోవడమైనది.

**6/757** - ఆమోదించుచూ, కమీషనర్ గారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**7/758** - నగరములో గతములో వున్న రేట్లను వసూలు చేయుచూ ఏ ఏ ప్రాంతములలో డ్రైనేజి ఛార్జీలు మరియు డొనేషన్స్ (నివాసిత, కమర్షియల్, ఇండస్ట్రియల్) ప్రస్తుతము ఏ విధంగా వసూలు చేయుచున్నారో తెలియజేయుచూ తదుపరి కౌన్సిల్ సమావేశము నందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**8/759** - ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**9/760** - ఆమోదించుచూ ఒక రోజు అవగాహన సదస్సు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**10/761** - ఆమోదించుచూ, A.P.S.R.T.C., వార్కి నివేదించడమైనది.

**11/762** - ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**12/763** మరియు **13/764** - ఆఫీసు వారు పరిశీలించి వెంటనే రిపేర్లకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**14/765** - ట్రాఫిక్ అండ్ స్పోర్ట్స్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

15/766 – పరిశీలించి తగు చర్యలు తీసుకోవలసినదిగా కమీషనర్ గారిని కోరుచూ తీర్మానించడమైనది.

16/767 – సమగ్ర సమాచారంతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

17/768 – ఆమోదించుచూ, అన్ని డివిజన్‌లలో ఏర్పాట్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

18/769 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.



19/770 – అధికారులు పరిశీలించి తక్షణమే రిపేర్లకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

20/771 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

21/772 – సమగ్ర సమాచారంతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

22/773 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

23/774 – ట్రాన్స్‌కో వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

24/775 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

25/776 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

26/777 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

27/778 – ప్రతిపాదనను ఆమోదించుచూ ఆయా రూట్లలో తిరిగే బస్సుల బోర్డులపై పేర్లు వ్రాయటాన్ని ఉపసంహరించుకోవడమైనది.

28/779 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

29/780, 30/781 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

31/782 – ఆమోదించుచూ, 3 సర్కిల్ కార్యాలయములను 5 సర్కిల్ కార్యాలయములుగా ఏర్పాటు చేయవలసినదిగా కమీషనర్ గార్ని కోరుచూ తీర్మానించడమైనది.

32/783 – మురికివాడల అభివృద్ధి కమిటీకి రిఫర్‌చేస్తూ తీర్మానించడమైనది.

33/784 – వార్డు బడ్జెట్ నుండి పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

34/785 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

35/786 – ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

36/787 – ఫేజ్-1నకు సంబంధించి నివాసితులు పూర్తిగా నష్టపోవుచున్నారు. కనుక ఆ ప్రాంతములలో 80 అడుగుల వరకు బందరు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు) ను విస్తరించవలసినదిగా నిర్ణయిస్తూ ఫేజ్-1, 2, 3 ల నందు నష్టపోయిన నివాసితుల స్థలములకు, కట్టడములకు పూర్తి స్థాయిలో నష్టపరిహారము చెల్లించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

37/788 – విద్యా శాఖ నుండి సమగ్ర సమాచారం తీసుకొని, సదరు కళాశాలను విజయవాడకు తరలించుటకు

పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్న సింగ్ నగర్ ప్రాంతములో ఏర్పాటు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించడమైనది.

38/789 - యల్.సి.యస్., స్కీమ్ నందు మరుగుదొడ్లు నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

సభ్యుల ఆమోదముతో సభాధ్యక్షుల వారు సభను
ది.31-01-2006 మంగళవారము ఉదయం గం.11.00 లకు వాయిదా వేసినారు.

★★★

:: 4 ::

ది:30-01-2006 సోమవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, ది.31-01-2006 మంగళవారము ఉదయము 11.00 లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభ్యుల హాజరు

1. శ్రీమతి తాడి శకుంతల,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీ ముసునూరు సుబ్బారావు
4. శ్రీ కలపాల అంబేద్కర్
5. శ్రీమతి అన్నే ప్రసన్న
6. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
7. శ్రీమతి నల్లూరు ఉషారాణి
8. శ్రీమతి కోనేరు రమాదేవి
9. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
10. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
11. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
12. శ్రీమతి కోగంటి విమలకుమారి
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
15. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
16. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
17. శ్రీమతి కాజ సరోజ
18. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
19. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
20. శ్రీ దోనేపూడి కాశీనాథ్
21. శ్రీ కోరాడ రామ్మోహన రావు
22. శ్రీ బుద్దా జగన్నాథం
23. శ్రీ యలకల చలపతి రావు
24. శ్రీ ఖాదర్
25. శ్రీ పత్తి నాగేశ్వర రావు
26. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
27. శ్రీ తాజ్‌నోత్ దాసు
28. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
29. శ్రీమతి కోళ్ల సుధారాణి
31. శ్రీమతి సుఖమంచి శైలజ
32. శ్రీమతి చిలకా సలోమి
33. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
34. శ్రీ బోయి సత్యబాబు
35. శ్రీ మహదేవు అప్పాజీరావు
37. శ్రీమతి మల్లికా బేగం
38. శ్రీమతి దుత్తా వెంకట మహాలక్ష్మి
39. శ్రీ కునుకు రాజశేఖర్
40. శ్రీమతి వీరమాచినేని లలిత
41. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
42. శ్రీమతి పిల్లి లక్ష్మీ తులసి
43. శ్రీ సామంతపూడి నరసరాజు
44. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
45. శ్రీ మీసాల రాజేశ్వర రావు
46. శ్రీ దోనేపూడి శంకర్
47. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
48. శ్రీ ఎరుబోతు రమణారావు
49. శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని
50. శ్రీ గోగుల రమణారావు
51. శ్రీ చిగురుపాటి బాబూరావు
52. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
53. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
54. శ్రీమతి మురిపాల సత్యవతి
55. శ్రీమతి కొప్పరపు శ్రీదేవి

కో-ఆప్టెడ్ సభ్యులు:-

56. శ్రీ సంపర రామ మోహన రావు
57. శ్రీమతి కడియం చారమ్మ
58. శ్రీ మునీర్ అహ్మద్

ఎక్స్-అఫిషియో సభ్యులు:-

59. శ్రీ వంగవీటి రాధాకృష్ణ,

30. శ్రీ షేక్ కరిముల్లా యం.యల్.ఏ., (విజయవాడ తూర్పు)

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

39/790 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

40/791 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.



41/792 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

42/793 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

43/794 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

44/795 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
45/796 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
46/797 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.
47/798 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

48/799 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

49/800 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

50/801 – లైటింగ్ ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయడమైనది.

51/802 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
52/803 – కమీషనరు గారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.
53/804 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.
54/805 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

55/806 – తీర్మానము అవసరములేదని భావించడమైనది.

56/807 నుండి 64/815 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

65/816 – ట్రాఫిక్ అండ్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారికి రిఫర్ చేయడమైనది.

66/817 – అవసరమైన ప్రదేశములలో ఫుట్‌పాత్‌ల నిర్మాణము చేయవలసినదిగా తీర్మానించడమైనది.

67/818 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

68/819 – ఆర్.సి.హెచ్. సెంటర్ల నిర్వహణకు వెంటనే గ్రాంట్లు విడుదల చేయవలసినదిగా ప్రభుత్వమును కోరుచూ తీర్మానించడమైనది.

69/820 – ప్రతిపాదనను ఉపసంహరించుకోవడమైనది.

70/821 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**71/822** – వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు ఏ విధమైన అసౌకర్యం కలుగకుండా పింఛన్‌లు పంపిణీ చేయుటకు తగు ఏర్పాట్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**72/823** – ఫేజ్-1నకు సంబంధించి నివాసితులు పూర్తిగా నష్టపోవుచున్నారు. కనుక ఆ ప్రాంతములలో **80** అడుగుల వరకు బందరు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు) ను విస్తరించవలసినదిగా నిర్ణయిస్తూ ఫేజ్-**1, 2, 3** ల నందు నష్టపోయిన నివాసితుల స్థలములకు, కట్టడములకు పూర్తి స్థాయిలో నష్టపరిహారము చెల్లించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.



**73/824** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**74/825** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**75/826** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**76/827** – ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

**77/828** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**78/829** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**79/830** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**80/831** – లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**81/832** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**82/833** – తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగా ట్రాన్స్‌కో వారిని కోరుతూ తీర్మానించడమైనది.

**83/834** – లైటింగ్ కమిటీకి రిఫర్ చేయడమైనది.

**84/835** – ఆఫీసు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**85/836, 86/837, 87/838** – ప్రత్యేకాధికారి పాలనలో జరిగినటువంటి కౌన్సిల్ సమావేశము **2005** తీర్మానము నెం.**57**ను రద్దుపర్చుచూ సదరు నిర్ణయముపై ఏ విధమైన చర్యలు చేపట్టరాదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**88/839** – ఆఫీసు వారి రిమార్కులు కోరడమైనది.

**89/840, 90/841, 91/842** – ఆమోదించడమైనది.

**92/843** – వార్డు కమిటీల పరిధిలో పరిశీలన జరిపి మెరుగైన చర్యలు చేపట్టుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**93/844** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**94/845** – రామలింగేశ్వర నగర్ నగరపాలక సంస్థ పరిధిలో వున్న ఎన్.టి.యస్. నెం.**4**, బ్లాకు నెం.**3** నందు స్థలం పరిశీలన జరిపి విజయవాడ క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక వారితో సంప్రదింపులు జరిపి వారి అభీష్టం మేరకు క్రైస్తవులకు మరియు దళిత క్రైస్తవులకు స్మశాన వాటికను కేటాయించవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**95/846** – ఫేజ్-1నకు సంబంధించి నివాసితులు పూర్తిగా నష్టపోవుచున్నారు. కనుక ఆ ప్రాంతములలో **80** అడుగుల వరకు బందరు రోడ్డు (మహాత్మా గాంధీ రోడ్డు) ను విస్తరించవలసినదిగా

నిర్ణయిస్తూ ఫేజ్-1, 2, 3 ల నందు నష్టపోయిన నివాసితుల స్థలములకు, కట్టడములకు పూర్తి స్థాయిలో నష్టపరిహారము చెల్లించుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**96/847, 97/848, 98/849** – రామలింగేశ్వర నగర్ నగరపాలక సంస్థ పరిధిలో వున్న ఎస్.టి.యస్. నెం.4, బ్లాకు నెం.3 నందు స్థలం పరిశీలన జరిపి విజయవాడ క్రైస్తవ సంఘాల ఐక్య వేదిక వారితో సంప్రదింపులు జరిపి వారి అభీష్టం మేరకు క్రైస్తవులకు మరియు దళిత క్రైస్తవులకు స్మశాన వాటికను కేటాయించవలసినదిగా నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.



**99/850** – గుంటూరు జిల్లా అంగలకుదురు జిల్లా పరిషత్ హైస్కూలు సెకండరీ గ్రేడ్ టీచరు శ్రీమతి టి.కనకదుర్గాదేవిని విజయవాడ కార్పొరేషన్ స్కూలునకు బదిలీ చేయుటకు ఆమోదించుచూ తీర్మానించడమైనది.

**100/851**– ప్రతిపాదనను ఆమోదించుచూ వి.జి.టి.యం., ఉడా, పట్టాణాభివృద్ధి సంస్థ వారు రెవిన్యూ డిపార్టుమెంట్ వారు, నగరపాలక సంస్థ కమీషనర్ గారు సంయుక్తముగా చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**101/852**– ఏ విధమైన కౌన్సిల్ అనుమతి లేకుండా ప్రాముఖ్యత కలిగిన బీసెంట్ రోడ్డు నందు బారికేడ్లు నిర్మించడంపట్ల ఈ కౌన్సిల్ తీవ్ర నిరసనను తెలియజేస్తూ, వెంటనే సదరు బారికేడ్లను తొలగించవలసినదిగా కమీషనర్ గారిని ఆదేశిస్తూ తీర్మానించడమైనది.

మేయరు గారి ప్రకటనతో సమావేశము ముగిసినది.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.